# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 22 జూలై, 2026 | పేజీలు : 08


## మంత్రి పొంగులేటికి ఎమ్మెల్యే నాయిని స్వాగతం



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్షా సమావేశం నిమిత్తం హనుమకొండకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈవి.శ్రీనివాస రావు,పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో సమాజంలో వెలుగులు నింపాలి

### ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు



**ప్రజాపక్షం/హసన్ పర్తి :** హసన్ పర్తి మండల కేంద్రం లోని ప్రధాన కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గొడుగులు పంపిణీ చేశారు.రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో హసన్ పర్తి లోని మహాలక్ష్మి బ్యాంకెట్ హాల్లో గొడుగుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి,హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు గారు ముఖ్య అతిథిగా హాజరై గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు పక్కన, కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు, రోజంతా ఎండనక, వాననక చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న మహిళలు, వృద్ధులకు నీడనివ్వాలన్న

వివరాలు 2లో

# పోడు రైతు ఆత్మహత్యాయత్నం



**ప్రజాపక్షం/వెంకటాపుర్ (రామప్ప) :** గత 15 సంవత్సరాలుగా తాను కష్టపడి పోడు చేసుకున్న భూమిని కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తో ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకోవడాన్ని చూడలేక మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన పాలంపేట శివారు రామప్ప చెరువు శిఖం వద్ద జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పాలంపేట గ్రామానికి చెందిన బోడ మహేందర్ 2003 సంవత్సరం నుండి రామప్ప చెరువు శిఖంలోని మూడు ఎకరాల భూమిని పోడు చేసుకుని వరి పంట సాగు చేసుకుంటున్నారని, అట్టి భూమి పట్టా కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నామని మహేందర్ భార్య రమాదేవి తెలిపారు. అయితే గత కొన్ని రోజులుగా పాలంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారని కాంగ్రెస్ నాయకులు మాటలు విని సోమవారం రోజు తాను పోడు చేసుకున్న భూమిలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఫెన్సింగ్ కోసం కందకాలు తీస్తుండగా ఆవేదన చెందిన మహేందర్ గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాము చేసుకున్న పోడు భూమి పై విచారణ చేసి తమ కుటుంబానికి న్యాయం చేయాలని మహేందర్ భార్య రమాదేవి అధికారులను కోరుతున్నారు.

# గర్భిణికి సకాలంలో వైద్యం

### అధికారుల సమన్వయంతో ప్రాణాలు కాపాడిన వైద్య బృందం

### 108 అంబులెన్స్ ద్వారా ఏటూరు నాగారం ఆసుపత్రికి సురక్షితంగా తరలింపు



**ప్రజాపక్షం/వాజేడు:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో163వ జాతీయ రహదారి ఇసుకవాగు బ్రిడ్జి సమీపంలో రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అయినప్పటికీ అధికారుల సమన్వయం, వైద్య సిబ్బంది సమయ స్ఫూర్తితో స్పందించి మంగళవారం ఓ గర్భిణికి సకాలంలో వైద్యం అందించి సురక్షితంగా ఏటూర్ నాగారం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయ్యవారిపేట గ్రామానికి చెందిన కావేరి అనూష ఐదవ కాన్పు కోసం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రాగా, వైద్యులు పరీక్షించి ఆమెకు రక్తం కేవలం 5 గ్రాములు మాత్రమే ఉందని

వివరాలు 2లో

## బొగత జలపాతం సొబగులు 'అదుర్స్'



మొయిన్‌లో

### విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# రైతు పోలంబాట-రైతు ప్రజా పాట




**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిదిలో మరిపెడ,ఎల్లంపేట,నర్సింహులపేట సెక్షన్ పరిధిలో మంగళవారం రైతులకు సంబంధించిన సమస్యల పరిశీలన,పరిష్కరంలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఎల్లంపేట,గుర్రప్ప తండలలో రైతు పోలం భాటరైతు ప్రజాపాట కార్యక్రమాన్నీ నిర్వాహించారు.ఈ సందర్బంగా పలువురు రైతులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకోని రాగా,అధికారులు వాటి పరిష్కరానికీ హామీ ఇచ్చారు.అనంతరం గుర్రప్పతండాలో 100కెవి విద్యుత్ ట్రాన్స్‌పర్మర్‌ను అధికారులు ప్రారంభించారు. రైతులు ఎవైన విద్యుత్ సమస్యలు ఉంటే 1912 నెంబర్ కు తెలపాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మహామద్, రూబినా, సిబ్బాంది వేమన, కాంతచారి, మహేష్, వీరన్న, రవిందర్, రైతులు, పాల్గోన్నారు.

## మొక్కలే మానవ మనగడకు ఆధారం



**ప్రజాపక్షం/కమలాపూర్:** మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని మండలంలోని మర్రిపల్లి గూడెం గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతి పాలక వర్గ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని అందులో భాగంగానే మొక్కలు నాటి వాటిని పెంచేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడేం రాజేందర్, వార్డు సభ్యులు మల్యాల రజినీకర్, రావుల వాణి వెంకటేష్, ఇనుగాల లత కృష్ణ, జెలీల్, ఏపివో రమేష్, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, నారాయణ రెడ్డి, రాజు, కృష్ణ, అశోక్,రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రోప్ స్కిప్పింగ్ జిల్లా జనరల్ సెక్రటరీగా శ్రీనాథ్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** తెలంగాణలో రోప్ స్కిప్పింగ్ క్రీడను గ్రామీణ స్థాయి నుంచి మరింత విస్తరింపజేయడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం లక్ష్యంగా తెలంగాణ రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ జిల్లాల వారీగా కొత్త బాధ్యులను నియమించింది. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని రిషి ఎమ్.ఎస్. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ విమెన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓరియంటేషన్ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా రోప్ స్కిప్పింగ్ జనరల్ సెక్రటరీగా మండలంలోని పెంచికలపేట కు చెందిన ముదిగిరి శ్రీనాథ్‌ను నియమిస్తూ అఫిలియేషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.ఈ సర్టిఫికెట్‌ను ఐఆర్ఎస్ఎఫ్ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ షగుఫ్తా అంజుమ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మామిడి శ్రీధర్, రాష్ట్ర ఖజాంచి దాడి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ గౌడ్ సంయుక్తంగా శ్రీనాథ్‌కు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ జిల్లాలో రోప్ స్కిప్పింగ్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని, యువతలో ఈ క్రీడపై అవగాహన పెంచడంతో పాటు మరింత మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముల్కనూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి,ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఉప సర్పంచ్ మమతా బాలకృష్ణ మాజీ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఉషా కోయిల ప్రకాష్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ గౌడ్ మాడుగుల చింటూ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

## జంక్ ఫుడ్‌తో ఆరోగ్య సమస్యలు



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** జులై 21 నేషనల్ జంక్ ఫుడ్ డే సందర్భంగా మంగళవారం మిల్లెట్స్ ప్రమోటర్, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ప్రజలకు జంక్ ఫుడ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, మిల్లెట్స్ ఆధారిత సాత్విక ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత ఐదు సంవత్సరాలుగా మిల్లెట్స్ నే ఆహారంలో భాగంగా చేసుకున్నానని దానివల్ల సుమారు 20 కిలోల బరువు తగ్గి ఏ అనారోగ్య సమస్యలు దరిచేరకుండా ఉన్నాయని తెలుపుతూ, నేటి జీవనశైలిలో పిజ్జా, బర్గర్, ఫ్రెంచ్ ఫ్రైస్, శీతల పానీయాలు, ప్యాకేజ్డ్ స్నాక్స్ వంటి జంక్ ఫుడ్‌ను తరచూ తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, జీర్ణ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మన పూర్వీకులు అనుసరించిన మిల్లెట్స్ ఆధారిత సాత్విక ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికెలు, సామలు, ఊదలు వంటి చిరుధాన్యాలు శరీరానికి అవసరమైన పోషకాలు, పీచుపదార్థం, ఖనిజాలు, విటమిన్లు సమృద్ధిగా అందిస్తాయని తెలిపారు. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా మధుమేహం నియంత్రణ, గుండె ఆరోగ్యం, జీర్ణక్రియ మెరుగుదల, బరువు నియంత్రణకు కూడా దోహదపడతాయని వివరించారు. జంక్ ఫుడ్‌కు గుడ్‌బై చెప్పండి... మిల్లెట్స్‌తో ఆరోగ్యవంతమైన జీవితానికి వెల్‌కమ్ చెప్పండి అనే సందేశంతో ప్రజలందరూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు.

## కెటిఆర్ నిరుద్యో భరోసా నిరుద్యోగులకు భరోసా



**ప్రజాపక్షం/నడికూడ :** కేటీఆర్ నిరుద్యోగ భరోసా ఉచిత ఆన్లైన్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని నడికూడ మండలం వరికోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వి విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు పోచంపల్లి రఘుపతి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్స్,పోలీసు లాంటి ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే యువత లక్ష్యం అయితే తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, యువతకు ఆదర్శప్రాయుడు, కేటీఆర్ 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కేటీఆర్ నిరుద్యోగ భరోసా,ద్వారా అందిస్తున్న సువర్ణ అవకాశం,ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ను వినియోగించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి,మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో విన్నర్ ఆన్ లైన్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో వరంగల్ ఉమ్మడి జిల్లా నిరుద్యోగ యువతకు గ్రూప్స్2, గ్రూప్స్3,ఎస్ఐ,కానిస్టేబుల్ తదితర పోటీ పరీక్షలకు విన్నర్స్ ఆన్‌లైన్ ఇనిస్టిట్యూట్ విన్నర్స్ ఆన్లైన్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఉచిత కోచింగ్ అందించే యాప్‌ను జులై 22న హనుమకొండలోని న్యూ రాయల్ గార్డెన్స్ లో ఆవిష్కరణ ఉండనుందని ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇందుకోసం విన్నర్స్ ఆన్లైన్ మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని,మీ గ్రామం, మండలం,జిల్లా వివరాలను వాట్సాప్ 89850 96699 ఫోన్ నెంబర్ కి పంపాలని కోరారు.దరఖాస్తుదారులకు అప్లికేషన్ ఫారమ్ పంపడం జరుగుతుందని,దానిని పూర్తిచేసి నిర్వహించే పోటీ పరీక్షలు అవగాహన సదస్సుకు అప్లికేషన్ ఫామ్ తో పాటు హాజరు అయిన వారందరికీ కేటీఆర్ నిరుద్యోగ భరోసా కార్యక్రమం కింద ఒక సంవత్సరం పాటు ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందించనున్నామని, ఉత్సాహవంతులు కార్యక్రమానికి నేరుగా హాజరు కావాలని కోరారు.

## మత్తుకు బానిసైన వ్యక్తులను పునరావాస కేంద్రానికి తరలింపు



**ప్రజాపక్షం/వేలేరు:** మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందని వేలేరు ఎస్సై ఎ సురేష్ తెలిపారు.సోమవారం వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ఒకరు,ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవించి ఉన్న వ్యక్తులను గుర్తించి వారి కుటుంబ సభ్యుల సమ్మతితో డీఆడిక్షన్ (పునరావాసం)కేంద్రంలో చేర్చడం జరగిందని అన్నారు.ఈసంధర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసైన వారిని శిక్షించడమే కాకుండా వారికి తగిన వైద్య చికిత్స చేయించి మానసిక కౌన్సిలింగ్, పునరావాసం కల్పించడం ద్వారా సాధారణ జీవితంలోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

దేశవ్యాప్తంగా ప్రభుత్వం డీఅడిక్షన్ (పునరావాస)కేంద్రాలను ఏర్పాటు చేసి మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించే కార్యక్రమాలు అమలు చేస్తోందని మండలంలో ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసై ఉంటే వారిని దాచిపెట్టకుండా సంబంధిత పోలీసుశాఖ లేదా డీఅడిక్ట్(పునరావాస)కేంద్రాలకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## సగర కుల విద్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్:** హన్మకొండ జిల్లా సగర ( ఉప్పర ) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా(హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ) పరిధిలోని సగర (ఉప్పర) విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా ప్రతిభ కనబర్చిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు జిల్లా సగర సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీత కమలాకర్ రావు, వడ్లకొండ కుమారస్వామి తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023 2024, 20242025, 20252026 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన వివిధ విద్యా స్థాయి అనగా పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఎంబీబీఎస్, ఎండీ, ఐటీఐ, బీటెక్, ఎంటెక్, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, పాలిటెక్నిక్, ఎంబీఏ, బీఈడీ, ఎంఈడీ, డీఎడ్‌తో పాటు రాష్ట్ర, జాతీయస్థాయిలో నృత్యం, క్రీడలలో ప్రతిభ చాటిన సగర విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వారు సాధించిన ఉత్తీర్ణత మార్కుల మెమో జాబితా, కులం, నివాస ధ్రువీకరణ పత్రం (ఆధార్ కార్డు), రెండు కలర్ పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కుమార్‌పల్లిలోని జిల్లా సగర సంక్షేమ సంఘ భవనంలో ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8008085158, 9849417538, 9441280051 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని కోరారు.

## సేవ కార్యక్రమాలతో సమాజంలో వెలుగులు నింపాలి

మొదటి పేజీ తరువాయి

ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిన క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే అభినందించారు.గతంలో ఈ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సైకిళ్ల పంపిణీ, ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు చేశారని,మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోరే చంద్రమౌళి (గొడుగుల దాత),రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు సోమ వేణుగోపాల్,కార్యదర్శి నాయిని అనిల్ కుమార్,కోశాధికారి జూలూరి కృష్ణమూర్తి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పింగిలి వేణుగోపాల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు గొర్రె కిరణ్,ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, వంగపహడ్ పిఎసిఎస్ చైర్మెన్ మెరుగు రాజేష్ గౌడ్,65 డివిజన్ అధ్యక్షులు సునీల్,సీనియర్ నాయకులు,తోకాల లక్ష్మి రెడ్డి,కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, మండల,డివిజన్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణికి సకాలంలో వైద్యం

మొదటి పేజీ తరువాయి

గుర్తించారు. అదే సమయంలో ప్రసవ నొప్పులు రావడంతో వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. ప్రసవానంతరం తల్లి ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా మెరుగైన వైద్యం కోసం ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. రహదారులు దెబ్బతినడంతో ఎంపీడీవో, తాహసిల్దార్, ఎస్సై, గ్రామపంచాయతీ ప్రతినిధులు, ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేసి మొదట ఆటోలో, అనంతరం ట్రాక్టర్ ద్వారా వాగులు దాటించి కోయవీరాపురానికి చేర్చారు. అక్కడి నుంచి 108 అంబులెన్స్ ద్వారా ఏటూరు నాగారం ఏరియా ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు. ప్రకృతి వైపరీత్యాల మధ్య ప్రభుత్వ శాఖల సమన్వయం, ప్రజాప్రతినిధుల సహకారం, వైద్య సిబ్బంది అంకితభావం వల్ల తల్లి, శిశువుకు సకాలంలో మెరుగైన వైద్యం అందడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ వేణుగోపాల్, అయితే సిబ్బంది ఉన్నారు.

## నాయినికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిఎన్జీఓస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ , గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు రాము నాయక్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సర్వర్ హుస్సేన్, జిల్లా బాధ్యులు సలీమ్, సురేష్,రాజమౌళి, రాజేష్ ఖన్నా, గోపికృష్ణ, రామాంజనేయులు, శ్రీనివాస్ ప్రణయ్ ,రాజీవ్,అనూప్, హమీద్, మహబూబ్, వెంకట్రామిరెడ్డి, సాంబయ్య, మల్లేశం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదినం సందర్భంగా హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దిలీప్ రాజ్ తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హసన్ పర్తి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల కోసం వారు చేసే నిర్విరామ సేవ, అంకితభావం ఎంతో మంది కార్యకర్తలకు ప్రేరణగా నిలిచిందని, వారికి దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు.వారి వెంట కిసాన్ సెల్ వేణుగోపాల్ రెడ్డి, గొర్రె కిరణ్, రైతు రాజు, రాజేష్ గౌడ్, సునీల్, లక్ష్మి రెడ్డి, కిరణ్, మర్రి ప్రభాకర్, గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/మంగపేట:** ప్రతి ఒక్కరు పుట్టినరోజు సందర్భంగా ప్రతి పౌరుడు మొక్కలు నాటి పర్యావరణానికి పాటుప డాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మంగళవారం సాంబశివరెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో వికాస్ అగ్రి ఫౌండేషన్ కార్యాలయ ప్రాంగణంలో తన కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మొక్కలు నాటండి మొక్కలు చెల్లించుకోండి అని ఇచ్చిన పిలుపుతో తాను మంగళవారం తన జన్మదినం సందర్భంగా మొక్కలు నాటినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్డి పూర్ణ ప్రసాద్ షేక్ పాషా చెట్టుపల్లి తిరుపతిరావు దేగల శివాజీ పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జాతీయ అధ్యక్షులు ప్రముఖ న్యాయవేత్త సీనియర్ రాజకీయ నాయకులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం చెట్టిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన పోషిస్తున్న పాత్ర దేశానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మల్లికార్జున ఖర్గే రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఇస్సార్ ఖాన్, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆక రాధాకృష్ణ, కోడం బాలకృష్ణ, పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సుకు ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండలంలోని కోల్కొండ గ్రామంలో ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం, దుర్గమ్మ ఆలయంలో రైతుల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ యూనియన్ అధ్యక్షుడు ఐలయ్య, డీలర్లు నరసింగరావు, శ్రీధర్ రెడ్డి, పాము శ్రీధర్, కామిని నరసింహస్వామి, మహేందర్ నాయక్,

## పశువులతో ప్రాణ సంకటం..!



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డుల తో అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో భూపాలపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. సింగరేణి పారిశ్రామిక ప్రాంతంగా సుమారు లక్ష జనాభాకు పరిగెదుతున్న ఈ ఈ క్రమంలో అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కారులు అనేకమంది రద్దీతో నిత్యం రద్దీగా ఉండే ఈ పట్టణంలో మాత్రం పశువుల బెడద ప్రాణ సంకటంగా మారింది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలోని కృష్ణ కాలనీ, అంబేద్కర్ సెంటర్, రాజీవ్ సెంటర్, సుభాష్ కాలనీ రామ్ నగర్, శాంతినగర్ లోని పలు కాలనీలలో పశువులు రాత్రింబవళ్లు రోడ్ల పైననే దర్జాగా పడుకొని ఉంటున్నాయి. దీంతో రాత్రి పగలు తిరిగే ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దర్జాగా రోడ్డుపైన పశువులు రాత్రి పడుకొని ఉంటున్నాయి. ఈ పశువులతో భూపాలపల్లి పట్టణంలో ద్విచక్ర వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. రోడ్డుపైన కుటుంబంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న వాహనదారులు అనేక సందర్భాలలో పశువుల వల్ల పడి ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. సంబంధిత మున్సిపల్ అధికారులు పశువులను తరలించడంలో పూర్తిగా నిర్లక్ష్య ధోరణి వహిస్తున్నారు. ఆ పశువుల యజమానులకు ఆదేశాలు జారీ చేసి వాటి కట్టడికి చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరిగిన మున్సిపల్ అధికారులు మాత్రం పశువులను కట్టడి చేయడంలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే పట్టణంలో విచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్న పశువుల యజమానులకు నోటీసులు ఇచ్చి గోశాలకు తరలించి వాటిని కట్టడి చేయాలని ఈ సందర్భంగా ప్రజలు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనిసింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసీ3 ప్రాజెక్టులోబొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి మెగా ప్లాంటేసన్ కార్యక్రమములో పాల్గొని మొక్కలు నాటారు. మొదట కేటీకే ఓసీ 3 వ్యూ పాయింట్‌కు చేరుకున్న డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు ఉపరితల గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, యంత్రాల పనితీరు, భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. గనిలో అమలవుతున్న పనితీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గనిలో వర్షపు నీరు నిల్వ కాకుండా సమర్థవంతమైన డ్రైనేజ్ వ్యవస్థను నిర్వహించాలని, స్లోప్‌ల స్థిరత్వంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రవికుమార్ , ఏజీఎం (ఐఈడీ) జోతి, పిఓ కేటీకే ఓసి 2 శ్యామ్ సుందర్, కేటీకే ఓసి3డి. రామస్వామి,డీజీఎం (ఎఫ్ఏ) పి.రాజేశ్వర్, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ నజీర్, ఇతర అధికారులు కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల:** భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం కొనసాగుతున్న తీరును భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ఎంతో విలువైనది అని అన్నారు.దీనిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ ఓటు కోల్పోకుండా ఏనుమరేషన్ ఫారాలు వ్రాసి ఇవ్వాలని,కొత్తగా ఓటుహక్కు పొందేవారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తెలిపారు.మండలంలోని ప్రతి ఒక్క కాంగ్రెస్ బూత్ ఏజెంట్లు ,నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని బి.ఎల్.ఓ లకు సహకరించాలని ఓటర్ల నుండి ఎనుమరేషన్ ఫారాలు తప్పకుండా సమర్పించే విధంగా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెరుమాండ్ల చంద్రకళ మొగిలి,వచ్చిక దీలిప్‌రెడ్డి,గంధం పోరయ్య,అంబాల కిరణ్,నాయకులు కుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో బీఎల్ఏలు సైనికుడిలా పనిచేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలని డి సిసి అధ్యక్షుడు బట్టు కరుణాకర్,టీపీసీసీ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక పరిశీలన సర్ కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ జిల్లా కాంగ్రెస్ కమిటీడీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ క్షేత్రస్థాయిలో పర్యటించి బీఎల్ఏల పనితీరును పరిశీలించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పర్యటనలో జిల్లా కేంద్రం లోని 14, 15, 18, 19, 20 నంబర్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఓటు హక్కు కలిగిన ప్రతి అర్హ పౌరుడికి ఓటు హక్కు కల్పించడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తోందని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి బీఎల్ఏ ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రతిరోజూ కనీసం 25 ఇళ్ల సందర్శన కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారితొలగింపు పూర్తి చేసిన దరఖాస్తులను వెంటనే బిలఏ కు అందజేత రోజువారీ పని నివేదిక పార్టీ బాధ్యులకు అందజేయాలన్నారు. బీఎల్ఏలు ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రతి అర్హ ఓటరిని గుర్తించి, ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని కాపాడేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ గుమోటోజు కిష్టయ్య, మేఘన శ్రీను, పరమేశ్వరి , వెంకట్యాదవ్, స్వామి, ప్రేమ్ కిషోర్, కోమల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గేమింగ్ యాక్ట్‌లో నలుగురి అరెస్ట్

**ప్రజాపక్షం/మహదేవపూర్:** గేమింగ్ యాక్ట్‌కు విరుద్ధంగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను మంగళవారం పోలీసులు కేసు నమోదు చేసి వారివద్ద నుండి 2100 నగదును స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసినట్లు తెలిపారు.ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు పల్లె రాజన్న,చకినాల శేఖర్,లేల్ల వెంకటస్వామి,ఎమ్మడిశెట్టి రాజేందర్‌లను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ప్రజలు పేకాట,జూదం,ఇతర చట్టవిరుద్ధమైన గేమింగ్ కార్యకలాపాలు నిర్వహించినా చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మండల కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన కొమ్మూరి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ మసూద్‌తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అక్కడ నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించి పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను ఎన్యుమరేషన్ ఫారంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఎవరు ఈ ప్రక్రియకు దూరంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింగరావు, విద్యానాథ్, బాలకిషన్ గౌడ్, వెంకట్ రెడ్డి, గౌస్, నాయకులు, సర్పంచ్‌లు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహించిన మండల అధ్యక్షుడు అనిల్ కుమార్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు గ్రామాలలో ఓటర్ల జాబితా పరిశీలన, వివరాల ధృవీకరణ చేపట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదు చేయడం, తప్పులను సరిదిద్దడం, మరణించిన ఓటర్ల పేర్ల తొలగింపుపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గణేష్, నాగరాజు, సజ్జన్, రసూల్, నరేందర్, రామచంద్ర, చంద్రశేఖర్, బీఎల్ఏలు, ప్రజా ప్రతినిధులు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్‌పై బిఎల్ఎలకు అవగాహన

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీఎల్ఏలకు అవగాహన శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి తీగల కరుణాకర్ రావు, సర్పంచ్ కుల్ల మోహన్ రావు మాట్లాడుతూ ఈ నెల 25లోగా ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, చేర్పులను వందశాతం పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఏలు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నాయకులు బిక్షపతి, నాయకులు మొగిలి, రాజేందర్, సారంగపాణి, అనిల్, రాజు, లింగయ్య, శంకర్, రమేష్, నర్సింగం, సత్యనారాయణ, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, అత్త, మాజీ ఎంపీటీసీ పుష్పలీల, తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు రమేష్, సునీల్, కళ్యాణి, వెంకన్న, సలీం, భాస్కర్, వెంకన్న, శ్రీనివాసరావు, అంజిరావు, అబ్బాస్, అలీ, యాకూబ్, భాస్కర్, బార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.5లక్షల చెక్కు పంపిణీ

ప్రజాపక్షం/దేవరుప్పుల: విద్యుత్ ఘాతానికి గురై మృతిచెందిన మండల కేంద్రానికి చెందిన నర్ర సోమయ్య కుటుంబానికి విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం మంజూరైన రూ.5లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కును శనివారం ఆయన భార్య నర్ర మంజులకు అధికారులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేష్, మండల యూత్ అధ్యక్షుడు వెంకన్న, విద్యుత్ సిబ్బంది, నాయకులు, గ్రామ స్థులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: నీట్ పరీక్ష ప్రశ్నాపత్రంలో లీకేజీలో ఆరోపణ ఎదుర్కొంటున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి డి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యార్థు లాఠీ చార్జ్ చేయడంపై నిరసన వ్యక్తం చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శి రాజు, ఉప సర్పంచ్ గంగరాజు, నాయ కులు సుధాకర్, యాకయ్య, నర్సింగ్, చిరంజీవి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ప్రజా సామ్యాన్ని ఖూనీ చేస్తోంది

ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షులు బడిశా ఆది నారాయణ ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ సమావేశములో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డుతూ నీట్ పేపర్ లీకేజీ పై దేశవ్యాప్తంగా విద్యా ర్థులు యువకులు చేపట్టే ఉద్యమంలో భాగంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిర సన చేపడుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం అత్యంత హీనమైన చర్య అని ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. లాటి దెబ్బలతో విద్యార్థుల ఉద్య మాన్ని ఆపలేరు. ప్రశ్నిస్తున్న యువతపై దాడులు బీజేపీ భయానికి నిదర్శనం అని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో బాడీశ ఆది న్నారాయణ ఎడ్ల నరేష్, నరేందర్ గద్దల సాయి, ముకుందాం, చందర్ కబ్బాక లక్ష్మణ్, భూక్య కుమార్, ఖలీఫ్ ఖాన్, బొడ్డు సుధాకర్ పల్లికొండ శ్రీవర్మ ఫయాజ్ పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ

ప్రజాపక్షం/పాలకుర్తి: మండలంలోని మల్లంపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు డిక్షనరీలను గ్రామ సర్పంచ్ పోశాల వెంకన్న, పాఠ శాల హెచ్‌ఎం అనిత పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ సంవ త్సరమును స్పోకెన్ ఇంగ్లీష్ నామ సంవత్సరంగా తీసుకుని ఇంగ్లీషులో ప్రావీణ్యత పొందాలన్నారు. దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహ కరించాలని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో జేఎంఐ సంస్థ ప్రతినిధులు ఆంజనేయులు, నర్సయ్య, సుధాకర్, రాజన్న శ్రీనివాస్, ఉపా ధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## బొగత గుట్టల మీదుగా నిత్యావసరాల కోసం ప్రయాణం



ప్రజాపక్షం/వాజేడు: 18 కిలోమీటర్ల బతుకు బాట అనే మాట పెనుగోలు గ్రామ ప్రజల నిత్య జీవితానికి అద్దం పడుతోంది. ములుగు జిల్లా వాజేడు మండలంలోని బొగత అటవీ గుట్టలపై ఉన్న పెనుగోలు గ్రామానికి నేటికీ సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామస్థులు ప్రతి అవస రానికీ 18 కిలోమీటర్లు కాలినడకనే ప్రయాణించా ల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన ఆది వాసి మహిళలు ఉయిక రాధా, ఉయిక మల్లక్క కుటుంబానికి అవసరమైన నిత్యావసర సరుకుల కోసం పెనుగోలు నుంచి కాలినడకన గుమ్మడిదొడ్డి గ్రామానికి చేరుకుని సరుకులు కొనుగోలు చేశారు. అనంతరం వాటిని భుజాన మోసుకుంటూ తిరిగి బొగత గుట్టల మీదుగా తమ గ్రామానికి 18 కిలోమీటర్ల ప్రమాదకర ప్రయాణాన్ని ప్రారంభించారు. సోమవారం రాత్రి కురి సిన భారీ వర్షాలతో మార్గమధ్యంలోని వాగులు, వంకలు ఉప్పొంగినా, మరో ప్రత్యామ్నాయ మార్గం లేక ప్రాణాలను పణంగా పెట్టి కాలినడకనే గ్రామానికి చేరు కోవాల్సి వచ్చిందని వారు తెలిపారు. ప్రతి వర్షాకా లంలో ఇదే దుస్థితి ఎదురవుతోందని, అత్యవసర పరిస్థి తుల్లో వైద్యం, విద్య, నిత్యావసరాల కోసం కూడా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన గ్రామా లకు తక్షణమే రహదారి, వంతెన సౌకర్యాలు కల్పించా లని ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు.

## తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ టిఎస్ ఫెలోగా ఎన్నికైన డా.లక్ష్మణ్ నాయక్

ప్రజాపక్షం/గోవిందరావుపేట: ములుగు జిల్లా గర్విం చదగ్గ శాస్త్ర వేత్త విద్యావేత్త డా.లక్ష్మణ్ నాయక్ ప్రతిష్టా త్మక తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ టీ ఏ ఎస్ ఫెలోగా ఎన్నికయ్యారు ఈ అరుదైన గౌరవం రాష్ట్ర విద్యా పరిశో ధనా రంగాల్లో ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా లభించింది డా.లక్ష్మణ్ నాయక్ తండ్రి స్వర్గీయ బిక్కు నాయక్ ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పాపయ్యపల్లి గ్రామంలో జన్మించారు వారి స్వగ్రామం పసర ప్రాథమిక విద్యను పసర ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి వరకు అభ్యసించారు అనంతరం ఏటూరునాగారం ఏపీఆర్ఎస్ లో 8వ తర గతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యను పూర్తి చేశారు డిగ్రీని ఏపీఆర్డీసీ సిల్వర్ జూబ్లీ కళాశాలలో పూర్తి చేసి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఎం ఎస్సి ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు అదే విశ్వవి ద్యాలయం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు కేవలం 23 ఏళ్ల వయస్సులోనే కాకతీయ విశ్వవిద్యాలయంలో అసి స్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులై అరుదైన ఘనత సాధించారు అనంతరం 2017లో ఉస్మానియా విశ్వవి ద్యాలయంలో చేరారు కాకతీయ ఉస్మానియా విశ్వవి ద్యాలయాల్లో కలిపి ఆరు సంవత్సరాలు ప్రిన్సిపాల్‌గా సేవలందించడంతో జాయింట్ డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ గా కూడా పని చేశారు ఎలాక్ట్రానిక్స్ విభాగానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా సేవలందించిన ఆయన ప్రస్తుతం ఫిజిక్స్ విభాగానికి బి ఓ ఎస్ చైర్మన్‌గా భాధ్యతలు నిర్వ హిస్తున్నారు పరిశోధనా రంగంలోనూ ఆయన విశేష కృషి చేశారు ప్రపంచ ప్రఖ్యాత సైంటిఫిక్ జర్నల్స్‌లో 75కు పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రాలు ప్రచు రించగా రెండు పేటెంట్లు కూడా నమోదు చేశారు తాజాగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఎన్నిక కావడం ద్వారా డా.లక్ష్మణ్ నాయక్ ములుగు జిల్లాతో పాటు రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు.

## టిబి రోగులకు పోషణ కిట్ల పంపిణీ



ప్రజాపక్షం/మరిపెడ: టీబీ ముక్త్ భారత్(క్షయ రహిత భారత్) కార్యక్రమంలో భాగంగా ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్,డిఎమ్‌హెచ్ఓ ఆదేశాలతో మంగళవారం మరిపెడ పిహెచ్‌సిలో టిబి నిర్ధారణ అయిన 26 మంది పేషెంట్లకు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రవి ఆధ్వర్యంలో పోషణ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లడుతూ,టిబి వ్యాధిగ్రస్థులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు వాడుతూ,ప్రభుత్వం అందించే పోషకాహారం తీసుకో వడం ద్వారా త్వరగా కోలుకుంటారని అన్నారు.దేశాన్ని టీబీ రహితంగా మర్చేందుకు ఆరోగ్య సింబ్బంది,ప్రజలు భాగస్వాములు కావలనీ పిలుపుని చ్చారు. క్షయ వ్యాధి ముందస్తు గుర్తింపు చర్యలలో భాగంగా వివిధ గ్రామల నుండి వచ్చిన 45 మంది అనుమానితుల నుండి స్ఫూటం(కఫం) శాంపిల్స్ సేక రించడం జరిగింది.ఖచ్చితమైన నిర్ధరణ కోసం ఈ శ్యాంపిల్స్ జిల్లా కేంద్ర ల్యాబ్‌కు పంపించడం జరుగు తుందనీ డాక్టర్ రవి అన్నారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ మంగమ్మ,సూపర్‌వైజర్స్ ఆవా ర్యులు,లక్ష్మి కుమారి,టీబీఎస్‌టిఎల్‌ఎస్ సందిప్,హెల్త్ అసిస్టెంట్లు వీరయ్య,నర్సయ్య,ఆశాకార్యకర్తలు,వైద్యా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖర్గే జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/భూపాలపల్లి: అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథు లుగా టీపీసీ కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ జిల్లా కాంగ్రెస్ కమి టీడీసీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, మల్లికార్జున ఖర్గే సాధా రణ కార్యకర్త స్థాయి నుంచి జాతీయ అధ్యక్ష పదవికి ఎదిగిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన చేస్తున్న కృషి దేశానికి ఆదర్శమని అన్నారు. ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ



మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. నాయకులు, కార్యకర్తలు ఖర్గే దీర్ఘా యుష్షు, ఆయురారోగ్యాలు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, వార్డు అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## నిషేధిత జలపాతానికి వెళ్ళినందుకు నలుగురిపై కేసు నమోదు




ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండలంలోని దూలా పురం అటవీ ప్రాంతంలో గుండం జలపాతం ప్రాంతంలోకి అక్ర మంగా వెళ్లేందుకు ప్రయత్నించిన వరంగల్‌కు చెందిన నలుగురు వ్యక్తులపై మంగళవారం అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. నిషేధిత ప్రాంతంలో అనుమతి లేకుండా ప్రవేశించినందుకు వారిపై కింద కేసు నమోదు చేశారు. అనంతరం నలుగురికి కలిపి రూ.8,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ, వర్షాకాలంలో గుండం జలపాతం పరిస ర ప్రాంతాలు అత్యంత ప్రమాదకరంగా మారుతాయని, ప్రజలు నిషే ధిత ప్రాంతాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. ని బం ధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది ఉన్నారు.

## ఐటిడిఎంలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ప్రజాపక్షం/ములుగు: ఏటూరునాగారం ఐటిడిఏలో ఖాళీగా ఉన్న ఏపిఓ, ఏఓ, ఎస్ఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిసె బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఏటూరునాగారం ఐటిడిఏ ప్రస్తుతం అధికారుల కొరతతో నిర్వీర్యంగా మారిందని విమర్శిం చారు. గిరిజనుల అభివృద్ధికి కేంద్రబిందువైన ఐటిడిఏలో కీలక పరి పాలనా పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రజలకు సరైన సేవలు అందడం లేదని అన్నారు. ఐటిడిఏలో పరిపాలనా లోపాల కార ణంగా గిరిజనుల తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చినా పనులు జరగక నిరాశతో వెనుదిరుగుతున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసీల పరిస్థితిలో ఆశించిన మార్పు కనిపించడం లేదని ఐటిడిఏలను నిర్వీర్యం చేసే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏటూ రునాగారం ఐటిడిఏలో ఖాళీగా ఉన్న ఏపిఓ, ఏఓ, ఎస్ఓ పోస్టులను భర్తీ చేసి గిరిజనులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవా లని కోరారు. లేనిపక్షంలో ఆదివాసీలను ఏకం చేసి దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేయాలి

ప్రజాపక్షం/మంగపేట : వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో దోమల సంఖ్య పెరిగి, డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజ నల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం అధికంగా ఉంది. అయినప్పటికీ మండలంలోని 25 గ్రామ పంచాయతీ లలో ఇప్పటికీ దోమల మందు పిచికారీ చేపట్టకపోవడం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే అంశం. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం, సంబంధిత అధికా రులు వెంటనే స్పందించి అన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారీ చేపట్టడంతో పాటు పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలి. ప్రజల ఆరోగ్యంతో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు. వెంటనే మండల ఎంపి డిఓ పరిశుద్ధం మీద దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి కోరారు.

## వర్షాలతో అన్నదాతల్లో ఆనందం

ప్రజాపక్షం/ములుగు:: జిల్లాలో సోమవారం రాత్రి కురిసిన వర్షా లతో రైతుల్లో ఆశలు చిగురించాయి. చెరువులు, కుంటల్లో ఓ మోస్తారు నీరు చేరడంతో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతు న్నాయి. వర్షాభావంతో ఆందోళన చెందిన రైతులు తాజాగా కురిసిన వర్షాలతో ఊరట వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు తొలి కపాటి వర్షాలే కురవడంతో పంటల సాగుపై రైతులు ఆందోళన చెందారు. అయితే సోమవారం రాత్రి కురిసిన వర్షం వ్యవసాయానికి ఊతమివ్వడంతో వరి నాట్లు వేగం పుంజుకున్నాయి. రోజుకు సుమారు 200 ఎకరాల్లో వరి నాట్లు సాగుతుండగా, ఈ పనులు మరో నెల రోజుల పాటు కొనసాగనున్నాయి. వ్యవసాయమే జీవనా ధారంగా ఉన్న తమకు సకాలంలో వర్షాలు కురవడంతో అత్యంత అవసరమని రైతులు చెబుతున్నారు.

## అంకిత భావంతో కృషి చేయాలి

ప్రజాపక్షం/కొండపాక : ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్ వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. మంగళవారం శిక్షణ తరగతులను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. తెలుగు, గణితం ఇంగ్లీషు సబ్జెక్టులలో విద్యార్థులను అభివృద్ధి చెందే విధంగా పనిచేయాలన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ అంశాలను పాఠశాలల్లో అమలుపరిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగేలా విద్యార్థులను తీర్చిదిద్ది మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ లు గా సత్య కృష్ణ, రాంప్రసాద్, శ్రీనివాస్, మాధురి వ్యవహరించారు . మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట మున్సిపల్‌కు త్వరలో జరిగే ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి పార్టీ ఉనికిని మరింత బలోపేతం చేయాలని జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లో తీసుకెళ్లటం ద్వారా బిజెపి సత్తా చూపగలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఓటరుజాబితా సవరణ ప్రక్రియలో నాయకులు,కార్యకర్తలు. క్రియాశీలకంగా పాల్గొని అర్హులైన ఓట్లు పోకుండ చూడాలని సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మెస్థితిలో లేరన్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం బిజెపి జెండాను ఎగురవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తుంగ కనకయ్య, విభిషన్‌రెడ్డి, యెల్లు రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా భూముల రీ సర్వే చేపట్టాలి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలో గల గడి పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభ భూభారతి భూముల రీ సర్వే అవగాహన సదస్సులో మెదక్ జిల్లా ఆర్డీవో రమాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో రైతుల భూములను పకడ్బందీగా సర్వే చేసి, రికార్డుల్లోని తప్పులను సరిదిద్దడం రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూముల రీ సర్వే లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా రైతులకు భూ వివాదాలు తగ్గి, స్పష్టమైన హక్కులు లభిస్తాయన్నారు. సర్వే సమయంలో రైతులు అధికారులకు సహకరించాలని, తమ భూములకు సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

## గొర్రెల మందపై కుక్కల దాడి...44 గొర్రెలు మృతి..

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో మంగళవారం విషాద ఘటన జరిగింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 44 గొర్రెలు,మేకలు వీధి కుక్కల దాడిలో మృతి చెందాయి. మిట్టపల్లి గ్రామానికి చెందిన గాంతి శ్రీనివాస్‌కు చెందిన గొర్రెల మందపై సోమవారం అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు దాడీ చేశాయి. ఈ దాడిలో 44 గొర్రెలు,మేకలు చనిపోగా,25 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. బాధితుడు గాంతి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రోజూ మాదిరిగానే గొర్రెలను మేతకు తీసుకెళ్లి వచ్చిన తర్వాత సాయంత్రం సమయంలో తన షెడ్డులో తోలానని,మంగళవారం ఉదయం వచ్చి చేసేటప్పటికీ మంద మొత్తం చిందవందరగా గొర్రెలు,మేకలు మృతి చెంది ఎక్కడికక్కడ పడిపోయి కడుపు ఉబ్బి పేగులు బయటికి వచ్చి పడి ఉన్నాయని తెలిపారు. వెంటనే గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ మరియు గ్రామస్తులకు సమాచారం అందించారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు 6 లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధితుడు,అతని కుటుంబసభ్యులు తెలిపారు. ఉపాధికి ఆధారంగా ఉన్న గొర్రెలు ఏక కాలంలో మృతి చెందడంతో కుటుంబం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిందని బాధితుడు గాంతి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఈయన విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా పశుసంవర్ధక అధికారి గోపాలకృష్ణమూర్తి, మండల అధికారి చతుర్వేదితో కలిసిసంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొర్రెల కాపరి శ్రీనివాస్‌కు



చెందిన 44 గొర్రెలు,మేకలు వీధికుక్కల దాడిలో చనిపోవడం బాధాకరమని,బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాకలెక్టర్,ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి న్యాయం జరిగేటట్లు చూస్తానని తెలిపారు.

**వీధి కుక్కలను అరి కట్టాలి.....**

గ్రామంలో వీధి కుక్కల దాడులు అనేకంగా జరుగుతున్నాయని,వాటి బెడత ఎక్కువ అయిందని వాటిని నియంత్రించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాధితునికి పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. గతంలో కూడా వీధి కుక్కలు అనేక సార్లు జంతువులపై దాడి చేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. చిన్నారుల వెంబడిపడి ఇబ్బందులు పెట్టడం వృద్ధులు గల్లీల వెంట నడవాలంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి కూత వేటు దూరంలోనే వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయడంతో చిన్నారులు భయపెడుతున్నారన్నారని తెలిపారు. ప్రభుత్వం దృష్టిపెట్టి వీధి కుక్కలను నియంత్రించే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పిహెచ్‌సి ఆకస్మికంగా తనిఖీ

### డీఎంహెచ్ఓ డా॥ సిహెచ్.ధనరాజు

ప్రజాపక్షం/కొండపాక : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥ సి.హెచ్.ధనరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం కుకునూరుపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, మందుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, జ్వరం వంటి లక్షణాలతో వచ్చే ప్రతి రోగికి వెంటనే పరీక్షలు నిర్వహించి తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. గర్భిణులను నమోదు చేసినప్పటి నుంచి సురక్షిత ప్రసవం జరిగే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఇంటింటి సందర్శనల ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అవసరమైన వైద్య సూచనలు అందించాలని తెలిపారు.



అలాగే పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వంద శాతం పూర్తి చేయాలని, ఒక్క చిన్నారైనా టీకాలకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి దోమల ఉత్పత్తి స్థలాలను నిర్మూలించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం లోని సేవల అమలు తీరును సమీక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. ఈ తనిఖీలో వైద్యాధికారి డా॥ కిరణ్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్ లలిత, హెచ్‌వీ సుజాత, ల్యాబ్ టెక్నీషియన్ బాలమణి, ఫార్మసీ ఆఫీసర్ సోమిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఓటును కాపాడండి

ప్రజాపక్షం/కొమురవెల్లి : మండల కేంద్రంలో సర్ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మంగళవారం రోజు కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమాన్ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కార్యక్రమం నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, బూత్ లెవెల్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుండి మినహాయించబడకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో పూర్తి



చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. సర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓ లకు సన్మానం

ప్రజాపక్షం/రేగోడు ; సర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసిన బిఎల్ఓ లకు మంళవారం తాసిల్దార్ కార్యాలయంలో సన్మానం చేశారు రేగోడ్ మండలంలో ని మక్త వెంకటాపూరం తాటిపల్లి తాండ బురున్ వాడి తాండ 100శాతం పూర్తి చేసిన సందర్భంగా మంజుల పార్వతి స్వరూపలను తాసిల్దార్ దత్తారెడ్డి శాలువాలతో సన్మానం చేసి బహుతులు అందజేశారు మండలంలో ని సర్ ప్రక్రియను వేగవంతంగా చేయాలని అన్నారు.

## కొత్వాల్ పల్లి లో మైసమ్మ బోనాలు



ప్రజాపక్షం/రేగోడు ; మండలం కొత్వాల్ పల్లి అషాఢ మాసం సందర్భంగా బోనాలు పండుగలు ఘనంగా జరుపుకున్నారు మంళవారం శ్రీమైసమ్మ దేవిబోనాలు పండుగాను నిర్వహించారు బ్యాండ్ మేళాల చప్పుడుతో పోతురాజుల విన్యాసాలతో మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

### అదనపు ఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్

ప్రజాపక్షం/రామాయంపేట: మెదక్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, నేరాల నియంత్రణకు జిల్లా పోలీసులు సమగ్ర కార్యాచరణ చేపట్టినట్లు మెదక్ జిల్లా అదనపు ఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం రామాయంపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించిన ఆయన పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజలకు సత్వం న్యాయం అందేలా దర్యాప్తు ప్రక్రియలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. యువత అధిక వేగంతో వాహనాలు నడుపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌కు మెదక్ జిల్లా దగ్గరగా ఉండడంతో మాదక ద్రవ్యాల రవాణ జరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు తక్కువ ధరకు లభిస్తుండడంతో యువత వ్యసనాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్, అక్రమ రవాణ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, మాదక ద్రవ్యాలను నిర్మూలించడం సాధ్యమవుతుందని అదనపు ఎస్‌పి పేర్కొన్నారు. ఈసమావేశంలో సిఐ సైదా, ఎస్ఐ బాలరాజ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసా దరఖాస్తులకు మరో అవకాశం

ప్రజాపక్షం/రామాయంపేట: రైతు భరోసా పథకం లబ్ధిని మరింత మంది రైతులకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని మండల వ్యవసాయాధికారి ప్రవీణ్ తెలిపారు. 2026 జూన్ 15వ తేదీ వరకు పట్టా పాస్ బుక్‌లు పొందిన రైతులు ఇప్పటి వరకు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోని వారు అలాగే బ్యాంకు ఖాతా వివరాల్లో సవరణలు చేసుకోవాల్సిన రైతులు జూలై 31వ తేదీ వరకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు పట్టాపాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకుఖాతా పాస్ బుక్ జిరాక్స్‌లను దరఖాస్తుతో సమర్పించాలని సూచించారు. అర్హులైన రైతులు చివరి తేదీ వరకు వేచిఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇసుక కుప్పలు సీజ్



ప్రజాపక్షం/పాపన్నపేట: మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను సీజ్ చేసినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు. 29 స్థలాలలో 154 ట్రాక్టర్ ట్రిపుల్ గల ఇసుకను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఇసుకను గ్రామ పాలనాధికారి ఆధీనంలో ఉంచినట్లు వెల్లడించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన దొంతర వైన ఎల్లవ్వ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్లా లక్ష్మణ్ చేతుల మీదుగా 38500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషి ఫలితంగా పెదేంటి వారమైన మాకు వైద్య ఖర్యుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుపరాజు, రాములు, ఎండి సులేమాన్, కన్న తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్



ప్రజాపక్షం/పాపన్నపేట : వర్షాకాలంలో డెంగీ, మలేరియా, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు సైతం ఎక్కడ నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయవద్దన్నారు. స్థానిక వైద్యాధికారి అన్వర్, సిబ్బంది చందర్ తదితరులున్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

ప్రజాపక్షం/నర్సాపూర్ :నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎస్పీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి, వివిధ రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి గస్తీ, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని, నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు (వీపీఓలు) తమ పరిధిలోని గ్రామాల్లో సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ఆన్



లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, బ్యాంకింగ్ మోసాలు, ఫేక్ లింకుల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు విస్తృతంగా చేపట్టాలని ఎస్పీ సూచించారు. దుకాణాలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా వ్యాపారులు, దుకాణ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను గుర్తించేందుకు, నేరాల దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి సాగుని తగ్గించాలి వ్యవసాయ శాఖ విజ్ఞప్తి

ప్రజాపక్షం/నిజాంపేట్ : ఎల్‌నినో పరిస్థితుల దృష్టా రైతు సోదరులు వరి సాగు ను తగ్గించుకొని ప్రత్యమ్యాయ పంటలైన కందులు, మినుములు, పెసలు, ఆముదం పంటల సాగు ను పెంచుకోవడం ద్వారా రాబోయే వర్షాభావ పరిస్థితుల్లను అధిగమించి పంటలను పండించుకోవచ్చు. వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా నస్కల్ గ్రామంలో వేసిన వరి పంటను పరిశీలించి రైతులకు ఎల్‌నినో ప్రభావం పై మాట్లాడారు. అలాగే ఒక ఎకరం వరి సాగు నిమిత్తం దాదాపు గా 1200 మిల్లీమీటర్ల నీటి అవసరం ఉంటుంది. ఇంతే మొత్తం నీటి వసతి తో పైన పేర్కొనబడిన పంటలను 2 నుండి 3 ఎకరాలలో సాగు చేసుకోవచ్చు. ఎల్‌నినో పరిస్థితి కొనసాగిన నేపథ్యంలో భూగర్బ జలాలు మరింత క్షీణించి వరి పంట అత్యవసర పరిస్థితి లో నీటి ఎద్దడి కి గురి అయి



దిగుబడులు గణనీయంగా తగ్గే పరిస్థితులు తలెత్తవచ్చు. కావున రైతులు తమ వ్యవసాయ అనుభవంతో రాబోయే వర్షాభావ పరిస్థితుల్లను అధిగమించడానికి తగిన విధంగా ప్రణాళికలను రూపొందించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, రైతులు భూమ లింగం, సిద్దిరాములు, జీడిపల్లి లక్ష్మ ణ్, దూలం శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తండ్రి కరెంట్ షాక్‌తో మృతి

### గ్రామంలో విషాదఛాయలు

ప్రజాపక్షం/పాపన్నపేట: పొడ్చన్‌పల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య (ఏసు) తండ్రి ఏరోళ్ల కిష్టయ్య (56) మంగళవారం ఉదయం కరెంట్ షాక్ గురై మృతి చెందారు. ఇంటి వద్ద సంపు నుంచి ట్యాంక్‌కు నీటిని ఎక్కించే ప్రయత్నంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏరోళ్ల కిష్టయ్య మంగళవారం ఉదయం ఇంటి వద్ద ఉన్న సంపు నుంచి మోటారు ద్వారా ఇంటిపై ఉన్న ట్యాంక్‌కు నీటిని ఎక్కించే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. సోమవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా తడి వాతావరణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ విషయం గమనించిన కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి, కుటింబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడికి భార్య కమలమ్మ, ఇరువురు కుమార్తెలు, స్థానిక సర్పంచ్ ఏసు కుమారుడు ఉన్నారు.



## కూతురు పుట్టిన రోజు సందర్భంగా అంగన్వాడికి కానుక

ప్రజాపక్షం/కొండాపూర్ : సమాజానికి సేవ చేయాలనే మంచి సంకల్పంతో చిన్నారి రిహాన్సీ తొలి పుట్టిన రోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు ప్రత్యూష, అంజనేయుల దంపతులు స్థానిక గంగారం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు కుర్జీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె తొలి పుట్టిన రోజును సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపోకోవడం ఎంతో ఆనందంగా ఉందని అంగన్వాడి కేంద్రానికి తమ వంతు సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి టీచర్ సుజాత మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్ర అభివృద్ధికి అవసరమైన వస్తువులను విరాళంగా అందిస్తూ సహకరించడం అభినందనీయమని అన్నారు.
ఈ సేవా కార్యక్రమం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయాలి

### -పోస్టర్‌ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/రాంచంద్రాపురం : ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7న కర్ణాటక రాష్ట్ర రాజదాని బెంగళూరులో జరగనున్న బీసీ మహాసభను బిసి సంఘం నాయకులు విజయవంతం చేయాలని కోరారు. బీసీ హక్కుల రాజకీయ ప్రాతినిధ్యం ,సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రధాన నాయకులు ప్రదాన కార్యదర్శి తాటిపల్లి పాండు, సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుదాకర్ యాదవ్ సంగారెడ్డి జిల్లా బీసి యువత అద్యక్షులు గౌరంటి రమేష్ కుమార్, టీజీపీవి ఉమ్మడి జిల్లా అద్యక్షులు యాదగిరి. బిసి సంక్షేమ సంఘం సంగారెడ్డి నియోజకవర్గ అద్యక్షులు లాడే బాలు, వివిధ కుల సంఘాల నాయకులు బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరపరా చేయాలి

### - బహుజనసేన ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజు

ప్రజాపక్షం/కొండాపూర్ : వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని బహుజన సేన స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డప్పు రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మల్కాపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఎప్పుడు వస్తుందో? ఎప్పుడు పోతుందో? తెలియని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంటలు, ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, వాలిపోయిన స్థంబాలను వెంటనే ప్రమాదాలను నివారించాలని కోరారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే బహుజన సేన ఆద్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మౌలానా ,దుర్గయ్య, పాషా, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాపక పోస్టుల నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం

### - ప్రిన్సిపాల్ ప్రొఫెపర్ ఎం.ప్రవీణ



ప్రజాపక్షం/సంగారెడ్డి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య ఆదేశాలకు అనుగుణంగా 202627 సంవత్సరానికి గాను తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి ఆద్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ తెలిపారు. తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి ఆద్యాపకులుగా పనిచేయుటకు ఇంగ్లీషు 3, తెలుగు2, బి.బి.ఏ 2, బి.బి.ఏ రిటైరింగ్ 1, బి.కామ్ బిఎఫ్ఎస్ఐ 1, బి.కామ్, హెచ్ఆర్ 1, బిసిఏ 2,కెమిస్ట్రీ 1, పార్మా1, ఎకనామిక్స్ 1,హిస్టరీ 1,పొలిటికల్ సైన్స్ 1, పబ్లిక్ ఆడ్మినిస్ట్రేషన్ 1,కంప్యూటర్ సైన్స్ ,ఆప్లీకేసన్స్ 4, డేటా సైన్స్ 1, ఆర్టిఫియల్ ఇంటిలిజేన్స్ 1, విబాగాలల ఖాళీలు ఉన్నాయని వాటికి అర్హులైన అభ్యర్థుల నుండి దరకాస్తులను ఆహానిస్తున్నామని తెలిపారు. ఈ పోస్టులకు పిజితోపాటు నెట్/సెట్/పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రాదాన్యత ఉంటుందని తెలిపినారు. అభ్యర్థులుఏ దరఖాస్తు ఫారాలను సంబందిత విద్యార్హతలు ,బోదన అనుభవం , దృవపత్రాలతో తారా కళాశాలలో 2372025 సాయంత్రం గంటలలోపు సమర్పించాలని దరఖాస్తులు సమర్పించి అభ్యర్థులకు 2472025 తేదీన తారా ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలకు ఇంటర్యూ ,డెమోకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు అన్ని ఓరిజినల్ సర్టిపికెట్లతో పాటు ఒక జిరాక్స్ సెట్‌ను తీసుకొని కళాశాలలో 2372025 సాయంత్రం 4 గంటలలో లోపు సమర్పించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన సధిరపు శ్రీనివాస్ ఇటీవల కరెంట్ షాక్ తగిలి మరణించాడు. శ్రీను పిల్లలు శ్రీయాన్, సాన్విక, శ్రీమాన్ చదువుతున్న మండల ప్రజా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం బాధిత కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థికసాయం అందించి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, మురళి, వివేక్, నరేష్, రాజేంద్ర ప్రసాద్, ఎంఆర్‌సి యాకన్న, వార్డు మెంబర్ కళ్యాణి విష్ణు, పాల్గొన్నారు.

## ఘనంగా సీత్లా భవాని పండగ

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలంలోని లావుడ్య వాగ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని భక్య తండాలో బంజారా సమాజ ఆరాధ్య దైవం సీత్లా భవాని(గొర్ల దాటుడు) పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య భాజు మిట్టు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తండా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు, పశుసంపద ఆరోగ్యంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని సీత్లా భవాని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. వేడుకల్లో మాజీ ఉప సర్పంచ్ లావుడ్యా రవి, వార్డు సభ్యులు భూక్య చిట్టీ రవి, లావుడ్యా మమత రాకేస్, భూక్య అలియా, పులియా, చిట్టీ, లాలు, విజన్, సామియా,తండా పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## శివదూతీమాతగా భద్రకాళి అమ్మవారు

### 10వేల మంది భక్తుల దర్శనం

### ప్రత్యేక పూజలు చేసిన ఎంఎల్ఎలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న శాకాంబరి నవరాత్రి మహోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం అమ్మవారిని ఉగ్ర నిత్యా శివదూతీమాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం నిత్య పూజా కార్యక్రమాలు పూర్తి చేసిన అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ చేశారు. దశమహావిద్యల క్రమంలో ఏడవ రోజు ఉగ్రమాతగా, షోడశీ క్రమంలో శివదూతీమాతను ఆరాధించడం సంప్రదాయమని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. శివదూతీమాతను ఆరాధించడం వలన అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి శేషవస్త్రాలు అందజేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. డోర్నకల్ ఎంఎల్ఏ డాక్టర్ జటోత్ రామచందర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సుమారు 10వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా భక్తులకు దధ్యోదనం ప్రత్యేకంగా తయారు చేసిన హల్వాను ప్రసాదంగా పంపిణీ చేశారు. .

# విద్యార్థులపై, నిరసనకారులపై లాఠీ చార్జి దుర్మార్గం

### అరెస్టు చేసిన వారందరిని విడుదల చేయాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** నీట్ ప్రవేశ పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఆత్మహత్యల పాలైన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని మొదలైన డిమాండ్స్‌తో సిజెపి పిలుపు మేరకు సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్ ముందు ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులపై , యువతపై, వారి తల్లి దండ్రులపై, నిరసనకారులపై విచక్షణారహితంగా లాఠీ చార్జీలు చేసి, అరెస్టులు చేయడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. . ప్రవేశ పత్రాలు లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా జంతర్ మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుంగ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం, శాంతియుతంగా ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థి యువకులపై తలలు పగిలేటట్టుగా రక్తాలు కారేవిధంగా అత్యంత కిరాతకంగా లాఠీ చార్జీలు చేసి తీవ్ర గాయాల పాలు చేయడం ,భాష్ప వాయు గోళాలను ప్రయోగించడం చూస్తే దేశంలో ఉన్నది ప్రజాస్వామ్య పాలనా లేక నిరంకుశ పాలనా అర్థంకావడలంలేదన్నారు. ఉద్యమం ఉధృత రూపం దాల్చిన నేపథ్యంలో నిరసన కారుల ప్రతినిధులైన సౌరవ్ గౌర్, అశుతోష్ రాంకాలతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు జరపగా అరెస్టు చేసిన వాంగుచుంగును తక్షణమే విడుదల చేయాలని, ధర్మేంద్ర ప్రధాన్ ను విద్యా మంత్రిగా వెంటనే తొలగించాలని, నీట్ ప్రవేశ పరీక్షల లీకేజీ వల్ల మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబాల వారికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వాంగ్ చుంగ్ నిరవధిక నిరాహార దీక్ష కూర్చున్న కొద్దిరోజులకే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ రకంగా చర్చలు జరిపితే ఆందోళనలు ఇంత త్రీవరూపం దాల్చేవి కాదన్నారు. లాఠీలతో తూటాలతో ప్రజా ఉద్యమాలను అణచలేరని, ప్రశ్నించే గొంతుకలను మూయించలేరని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఉద్యమకారుల డిమాండ్స్ అంగీకరించాలన్నారు. లేనిచో ఉద్యమం దేశ వ్యాప్తంగా ఉధృతమవుతుందని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# మహిళా సంఘాల ఏర్పాటుపై దృష్టి సారించాలి




**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పట్టణ ప్రాంతాల్లో నూతన మహిళా సంఘాల(ఎస్‌హెచ్‌జి) ఏర్పాటుపై మెప్మా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్(ఏఎండి) యాదగిరిరావు సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మెప్మా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మహిళా సంఘాలకు అదనంగా పట్టణ ప్రాంతాల్లో మరో 30 శాతం సంఘాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 2లక్షల 2వేల ఎస్‌హెచ్‌జి సంఘాలు మాత్రమే ఉన్నాయని, రాష్ట్ర జనాభాతో పోలిస్తే ఈ సంఖ్య తక్కువగా ఉందన్నారు. సంఘాల ఆదాయ, వ్యయాల నిర్వహణ కోసం అవసరమైన 33 రకాల పుస్తకాలను గతంలో అందించామని తెలిపారు. ప్రస్తుతం మహిళా సంఘాలకు ఉచితంగా పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం రూ.30 కోట్ల కేటాయించిందని, త్వరలో వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు చెప్పారు. సిఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు చైర్మన్లుగా, నగర కమిషనర్లు వైస్ చైర్మన్లుగా, మెప్మా అధికారులు సభ్యులుగా కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, పిడి రాజేశ్వర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, డిఎంసిలు రజితరాణి, రేణుక, విజయ, రాజేశ్వరి, ఇన్‌చార్జి డిఎంసి హర్షవర్ధన్, ఏడిఎంసిలు వహీద్, సతీష్, టిఎంసిలు రమేష్, వెంకట్‌రెడ్డి, సిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శాంతియుత ప్రదర్శనపై పోలీసుల దాడిని ఖండించాలి




**ప్రజాపక్షం/నర్సంపేట :** ఢిల్లీలో విద్యార్థుల శాంతియుత ప్రదర్శన పై పోలీసుల దాడిని ఖండించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారథి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైసా గణేష్, బిఆర్ఎస్‌వి నర్సంపేట డివిజన్ కన్వీనర్ సదరం వినయ్‌లు కోరారు. నర్సంపేటలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్‌విల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 20 వ తేదీన నీట్ ప్రశ్నా పత్రం లీకేజీ వలన 20 మందికి పైగా విద్యార్థులు మరణించారు. విద్యార్థులు ఛలో పార్లమెంట్ పిలుపును ప్రశాంతంగా నిర్వహిస్తుంటే పోలీసులే కాకుండా ప్రైవేటు గుండాలను పోలీసు బృందాల ద్వారా పంపి శాంతియుతంగా సాగుతున్న విద్యార్థుల ప్రదర్శనపై రాళ్ళు విసిరి లాఠీ చార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగం, రబ్బరు బుల్లెట్లు వినియోగం, వాటర్ కాన్వాయ్ లను ఉపయోగించి చేసిన హింసాత్మక దాడుల్లో వందలాది మంది విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులు, ఉద్యమ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారన్నారు. ఈ సంఘటన కు నిరసనగా జూలై 21వ తేదీన వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపును ఇచ్చి ప్రశాంతంగా ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థులకు సంఘీభావంగా నిలువాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వం, మోదీ, షా ప్రభుత్వం లాగా నే రాష్ట్రం ప్రభుత్వం కూడా విద్యార్థి నాయకులపై కార్యకర్తలపై కర్కశంగా వ్యవహరించి అరెస్టు లు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్, కిరణ్, వంశీ, రఘు, కిరణ్, ప్రమోద్, రవి, కిరణ్, సన్నీ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఎల్ఏ నాయిని జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ రామన్నపేట, అంబేద్కర్ విగ్రహం దగ్గర పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను 29వ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణచందర్ ఆధ్వర్యంలో డివిజన్ ఇన్‌చార్జి తక్కలపల్లి అశోక్ రావు జిడబ్ల్యూఎంసి(మాజీ డిప్యూటీ మేయర్)డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సిరిమల్లె చెన్నమలు హాజరై స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు కంబాక్స్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసినటువంటి కేక్ కటింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ కన్వీనర్లు కేశరాజు నటిష్, కొలిపాక పద్మ, కందుకూరి అరుణ, తంగేళ్లపల్లి రాజేష్, గుజరాతి సదాశివుడు, నలుగంటి వినయ్, సౌరం బాలకృష్ణ, ఓరుగంటి శ్రీకాంత్, రాముల మల్లికార్జున్, గొడిశాల సాంబయ్య, స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన



**ప్రజాపక్షం/నర్సంపేట:** క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రతి ఒక్కరు గ్రామ గ్రామ అవగాహన కల్పించాలని డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ బ్లెస్సీ ఈస్టర్, వరంగల్ జిల్లా ఎన్‌టిఈపి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అరుణ్ జోషి అన్నారు. నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై సమావేశం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ విద్యార్థులను నిక్షయ్ మిత్రలుగా నియమించి నిక్షయ్ మిత్ర మొబైల్ యాప్ ద్వారా ప్రతి పదిమంది టిబి రోగులకు ఒక నిక్షయ్ మిత్ర చొప్పున అవగాహన కల్పించాలన్నారు. కళాశాలలో ఒక మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ఏర్పాటు చేయవల్సిందిగా కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించారు. త్వరగా వ్యాధిని గుర్తించండి త్వరగా చికిత్స పొందండి అనే నినాదంతో సమావేశాన్ని ముగించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ దామోదరీబాయి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ పూనమ్ కూమార్ జా, డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ సుజాత, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఉమర్ పాష, పద్మ జా, విజయ్ కూమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సస్పెన్షన్‌పై బిఆర్ఎస్ నేతల సంబరాలు



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మహేందర్ సస్పెన్షన్ నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘని సూరయ్య మాట్లాడుతూ ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై శాఖాపరమైన విచారణ అనంతరం చర్యలు తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమన్నారు. చట్ట అమలులో రాజకీయాలకు అతీతంగా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అవినీతి ఆరోపణలపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకున్న పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారింగుల సురేష్, తాటిపల్లి శివకుమార్, కిషన్, ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వల్పకాలిక పంటలను సాగుచేయాలి




**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం లేదా, ఆలస్యంగా వర్షాలు పడే పరిస్థితులు ఉన్నాయని, తెలంగాణ ప్రాంతంలో ఆరుతడి (తక్కువ నీటితో పండే), స్వల్పకాలిక పంటలు అత్యంత అనుకూలంగా ఉంటాయని వ్యవసాయ మండల విస్తారణాధికారి మెండు అశోక్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ముగ్ధంపురంలో నర్సంపేట మున్సిపల్ వార్డు కౌన్సిలర్ చీకటి సరూపఓదయ్య అధ్యక్షతన రైతులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి లభ్యత, నేల స్వభావం ఆధారంగా రైతులు కంది, మొక్కజొన్న, వివిధ రకాల చిరుధాన్యాలను ఎంచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారన్నారు. జూలై ఆఖరి వారంలో విత్తడానికి అనుకూలమైన పంటలు కంది,మొక్కజొన్న, చిరుధాన్యాలు సజ్జలు, కొర్రలు, రాగులు, పప్పుధాన్యాలు, వేరుశనిగ తదితర పంటలను సాగుచేసుకోఆవలని సూచించారు.

## నాయి బ్రాహ్మణులు సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/తాడ్వాయి** : నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా ఆహ్వాన కమిటీ సమావేశము సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ అధ్యక్షతన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతల గద్దెల ప్రాంగణంలో జిల్లా మహా సభ వాల్ పోస్టర్లను సమ్మక్క సారక్క పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గా రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం గోవిందరాజుల వసతి హాల్ లో సమావేశము ఏర్పాటు చేయగా సమావేశంలో పాల్గొన్న నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ, తరతరాలుగా నాయి బ్రాహ్మణులు క్షౌరవృత్తినే జీవనాధారంగా ఎంచుకొని ప్రజలకు సేవలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు, అలాంటి వృత్తిని నాయి బ్రాహ్మణులకు దూరం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి అని అన్నారు, దేవాలయాలలో, జాతరలలో, వృత్తి నిర్వహిస్తున్నా సరియైన ఆదరణ లేక, వృత్తి ద్వారా వస్తున్న ఆదాయం నాయి బ్రాహ్మణులకు దక్కకుండా దేవాదాయ, ధర్మాదాయ శాఖ పేరుతోని అలాగే ఇతర కులాల వారు కూడా ఆదాయం కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అన్నారు,అందుకోసం వృత్తిపై పూర్తి హక్కులు దక్కేవరకు వృత్తిలో ఇతర కులాల పెత్తనాలు లేకుండా జరిగే వరకు,సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, అందులో భాగంగా వృత్తిదారులను చైతన్యం చేయడానికి గాను సెప్టెంబర్ 15 న జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అన్నారు ఈ సమావేశంలో జంపాల సత్యనారాయణ చెన్న కుమార్ వేల్పుకొండ శరభంధం నడిగోటి మల్లయ్య మధ్దూరు రాములు జంపాల ప్రభాకర్ బద్దెల సత్యనారాయణ మధ్దూరు రాజు ఉద్యమారి సంతోష్ ఎనగందుల శ్రీనివాస్ కొత్తపెల్లి వెంకన్న దేవరకొండ మహేష్ ముత్యాల రాజు కురిమిల్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్‌లో ఆన్‌లైన్ మోసం..?

**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్** : ఆన్‌లైన్ షాపింగ్‌లో మరోసారి వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రోను ఆర్డర్ చేసిన కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన వినియోగదారుడికి అసలు మొబైల్‌కు బదులుగా డమ్మీ డిస్‌ప్లే ఫోన్ డెలివరీ అయిన ఘటన కలకలం రేపుతోంది. బాధితుడు లక్షా యాభై వేల రూపాయల విలువైన ఐఫోన్ 17 ప్రోను అమెజాన్ లో ఆర్డర్ చేయగా, ఓపెన్ బాక్స్ డెలివరీ చేయాల్సి ఉండగా, ప్రముఖ డాక్టర్ అయిన వినియోగదారుడు ఆసుపత్రి లో తీరిక లేని సమయంలో డెలివరీ బాయ్ ఫోన్ చేసి ఓటీపీ తీసుకుని పార్సెల్ ఓపెన్ చేయకుండానే ఇంట్లో కుటుంబ సభ్యులకు ఇచ్చి వెళ్లాడు. డ్యూటీ తర్వాత వచ్చి పార్సెల్ తెరిచి చూడగా పనిచేయని డమ్మీ డిస్‌ప్లే ఫోన్ మాత్రమే కనిపించినట్లు తెలిపారు. దీంతో వెంటనే అమెజాన్ కస్టమర్ సపోర్ట్‌ను సంప్రదించి రిటర్న్ కోసం అభ్యర్థించారు. కంపెనీ నిబంధనల ప్రకారం దీనిని రిటర్న్‌గా స్వీకరించలేమని చెప్పినట్లు బాధితుడు ఆరోపించారు . దీంతో అమెజాన్ పై చర్యలు తీసుకోవాలని వినియోగదారుల ఫోరంను సంప్రదించి,ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

### సమగ్ర దర్యాప్తు చేయాలని ఎస్పీ పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి** : మంగళవారం తెల్లవారు జామున సుమారు 04.15 గంటలకు కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాచేపల్లి గ్రామ సమీపంలో ఎస్ఎస్‌ఫంక్షన్ హాల్ వద్ద జాతీయ రహదారి 161పై రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు ,రోడ్డు పరిస్థితులు, ,వాహన వేగం, తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను సమగ్రముంగా విచారించి దర్యాప్తును వేగవంతం చేయాలని అదికారులను ఆదేశించారు. వివరాలోకి వెలితే మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా డెగ్లూర్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు ఎంహెచ్06ఎన్7306 నంబర్ గల స్కార్పియో వాహనంలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్తుండగా డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోవడంతో డివైడర్‌ను ఢీకొని హైవే రోడ్డును దాటి సర్వీస్ రోడ్డుపైకి దూసుకెళ్లి బోల్తాపడిందని ,ఈ ప్రమాదంలో మహమ్మద్‌షామీన్ బేగం (50) మహమ్మద్ అనాబియా తస్కీం (4) ఘటన స్థలంలోనే మృతి చెందగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మహమ్మద్ నదీమ్ (32) మార్గమధ్యలో మృతి చెందాడని తీవ్ర గాయాలపై మహమ్మద్ నవీద్ (28) సంగారెడ్డి లోని వెల్‌నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అలాగే గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ ఘటనపై కల్హేర్ పోలీసు స్టేషన్ లోకేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం ప్రమాదాలకు దారి తీస్తుందని, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పరిమిత వేగంలో వాహనాలను నడపాలని అన్నారు. దూరప్రాంతాలకు ప్రయాణాలు చేసేటప్పుడు తగినంత విశ్రాంతి తీసుకుని అప్రమత్తంగా వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# చెరువుల అభివృద్ధి, సంరక్షణపై కృషి

### అక్రమణకు పాల్పడితే క్రిమినల్ కేసులు

### పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/పటాన్‌చెరు** : చెరువుల టాపర్ జోన్లు ఎఫ్‌టిఎల్ పరిధుల్లో అక్రమణపై సీరియస్ హెచ్చరిక వడక్పల్లి గ్రామంలో బఫర్ జోనును ప్రముఖ నిర్మాణ సంస్థ ఆక్రమించి గోడ నిర్మించడంపై స్థానికుల ఫిర్యాదు వెంటనే తొలగించాలని ఆదేశం, రాఘవేంద్ర కాలనీ (బీరం గూడ డివిజన్) పోచమ్మ కుంట సరిహద్దులు నిర్ణయించాలి అమీన్పూర్ డివిజన్ దయారా పరిధిలోని జంగన్ కుంటల చెరువు సరిహద్దులు నిర్ధారించి సుందీకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖతో శాసన సభ్యుడు సమీక్ష అదికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. పటాన్చెరు సోమవారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రభుత్వ నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని చెరువుల అభివృద్ధి సుందరీకరణ పై రూపొందించవలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యంగా టాపర్ జోన్లు , ఎప్‌టిఎల్ పరిధుల్లోన్న స్థలాల ఆక్రమాణలకు అనుకూలంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో బీరం గూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ లోని పోచమ్మ కుంట, అమీన్పూర్ డివిజన్ పరిధిలోని దయారా ప్రాంతంలోని జంగన్ కుంట చెరువు సరిహద్దులను ఖచ్చితంగా నిర్ణయించి వాటి సుందరీకరణకు ప్రత్యేక ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులకు సూచించారు. వడక్పల్లి గ్రామ చెరువు, బఫర్ జోన్‌లో ప్రాముఖ్య సంస్థలు టపర్ జోన్ను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించామంటూ స్థానికుల్ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆ నిర్మాణం వెంటనే తొలగించి భూస్వాధీనం తీసుకోవాలని ఆదేశించారు. గూడెం మహిపాల్‌రెడ్డి ఫ్యూచర్ తరాలకు నీటి వనరులను పరిరక్షించడం సమాజ బాధ్యతగా ఉండని ప్రకృతి సమతుల్యాన్ని రక్షించడం అత్యవసరమని కీలకంగా పేర్కొన్నారు. ఆక్రమణలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి చర్యలు తీసుకోవడతాయని హెచ్చరించారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ఇఇ బిహీమ్, డీఈబాల్ గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా రమేష్ ఎన్నిక



**ప్రజాపక్షం/వేలేరు** : స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వేలేరు మండల అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్‌నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మణ్‌నాయక్ నివాసంలో వేలేరు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శాలపల్లిగ్రామఉపసర్పంచ్ ఎర్రగొల్ల రమేష్, ఉపఅధ్యక్షులుగా మల్లికుదుర్ల గ్రామఉపసర్పంచ్ కత్తి దయాకర్,ప్రధానకార్యదర్శిగా కమ్మరిపేట గ్రామఉపసర్పంచ్ చిలుపూరి సూర్యనారాయణ, ముఖ్యసలహాదారుగా వేలేరు గ్రామఉపసర్పంచ్ కోదూరి శ్రీకర్,వర్కింగ్ ప్రెజిడెంట్‌గా గొల్లకిష్టంపల్లి గ్రామ ఉపసర్పంచ్ జుర్రు అఖిల,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరగింది.ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ వేలేరు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్న ఉపసర్పంచ్‌లకు,స్టేషన్‌ఘన్ ఎంఎల్ఏ కడియం శ్రీహరికి,కాంగ్రెస్ పార్టీ వేలేరు మండలఅధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్‌నాయక్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ వేలేరు మండలఉపసర్పంచ్‌లతో కలిసి ఉండి గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను ప్రజలకు అందేలా కృషిచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్‌నాయక్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షుడు ఎర్రగొల్ల రమేష్,ఉపఅధ్యక్షుడు కత్తి దయాకర్,ప్రధానకార్యదర్శి చిలుపూరి సూర్యనారాయణ, ముఖ్యసలహాదారు కోదూరి శ్రీకర్, వర్కింగ్ ప్రెజిడెంట్ జుర్రు అఖిల, మాలోతు రాజశ్రీ, భూక్య సంగీత, కూరపాటి రమేష్, వివిధగ్రామాల వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సోమరాములు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సేవా సంఘం జనగామ జిల్లా అధ్యక్షునిగా మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పులి సోమరాములును నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహమూద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమరాములు మాట్లాడుతూ జిల్లాలోని దివ్యాంగుల హక్కుల కోసం వారి సమస్యల పట్ల తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రెండవ సారి జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు అలీకి కృతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన జిల్లా, మండల, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/టేకుమట్ల:** తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటిని నేడు మండలంలోని అమ్మ గార్డెన్‌లో ఎన్నుకోనున్నట్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కత్తి సంపత్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాష్ట్రం కోసం పోరాటం చేసినవారు,తెలంగాణ కోసం చనిపోయిన కుటుంబాల సభ్యులు,బైండోవర్ కేసులు,జైలుకు పోయిన ఉద్యమకారులతో మండల కమిటి ఎన్నికను జిల్లా జేఏసీ కన్వీనర్ పైడిపెల్లి రమేష్,మండల రవిందర్‌రెడ్డి,పున్నం రవిందర్,క్యాతరాజు సాంబమూర్తి జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. నేడు అమ్మ గార్డెన్‌లో 11 గంటలకు జరిగే సమావేశంలో అందరూ పాల్గోనాలని వారు కోరారు.

## వరదకు కొట్టుకుపోయిన తాత్కాలిక రహదారి

### తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాకపోకలు అంతరాయం



**ప్రజాపక్షం/వాజేడు:** తెలంగాణఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావంతో ములుగు జిల్లా వాజేడు మండలంలో పెద్దగొల్లగూడెం సమీపంలోని 163వ జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన తాత్కాలిక డైవర్షన్ రోడ్డు వరద ఉధృతికి మంగళవారం కొట్టుకుపోయింది. దీంతో తెలంగాణఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి, వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ప్రస్తుతం 163వ జాతీయ రహదారిపై కొత్త వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డు వరదను తట్టుకోలేక తెగిపోవడంతో తెలంగాణ మహారాష్ట్ర చత్తిస్గడ్ రాష్ట్రాలతో పాటు మండలంలోని సుమారు 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలు కూడా అంతరాయానికి గురయ్యాయి. గర్భిణీ మహిళను ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న 102 అంబులెన్స్ ఇసుకవాగు వద్ద నిలిచిపోవడంతో గంటసేపు వేచి చూసినా ప్రయోజనం లేక వెనుదిరగాల్సి వచ్చింది. రోడ్డు తెగిపోవడంతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ప్రత్యామ్నాయ మార్గం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘటన స్థలాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, వాజేడు తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కృపాకర్, వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, వాజేడు ఎస్సై జక్కుల సతీష్ పరిశీలించి, రాకపోకలను త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు. వరద ఉధృతి తగ్గిన వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అయితే, జాతీయ రహదారి నిర్మాణ సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక రహదారిని మరింత బలోపేతం చేసి ఉంటే ఈ అంతరాయం వచ్చేది కాదని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టడంతో పాటు వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.